క్లుప్తంగా

పశువులకు వ్యాక్సిన్

డుంబ్రిగుడ: మండలంలోని పోతంగి పంచాయతీ తోటవలస, పోతంగి తదితర గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని 212 పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సిన్ వేసినట్టు వైద్యాధికారి రాజశ్రీ చెప్పారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పశు వ్యాధులపై అవగాహన కల్పించారు. పశువులకు వ్యాధులు సంభవిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే చికిత్స అందిస్తామన్నారు. వైద్యుడు శీనయ్య, సిబ్బంది అనంత్‌రావు, అప్పారావు, సంజీవ్, రత్నం, మహేష్,రాజు, బాలు,ప్రకాష్,రాజు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

డుంబ్రిగుడ: మండలంలోని కించుమండ పంచాయతీలో సర్పంచ్ చెల్లమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలో ఏర్పాటుచేసిన డస్ట్‌బిన్‌లలో చెత్తను వేయాలన్నారు. దుకాణాల వద్ద చెత్త బుట్టలు తప్పనిసరిగా ఏర్పాటుచేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతికి సంతాపం


వెంకట రమణ (ఫైల్)

వీఆర్ పురం: గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడు మామిడి వెంకటరమణ హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటని నాయకులు శ్రీనివాస్, గంగులు అన్నారు. శనివారం ఉదయం స్వగ్రామం రేఖపల్లిలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు చెప్పారు. వెంకటరమణ మృతికి పలువురు సంతాపం తెలిపారు.

రేపు ఓపెన్ ఫోరం

వీఆర్ పురం: మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ ప్రజా వేదిక బహిరంగ సమావేశాన్ని ఈనెల 26న స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఆర్.ఫణేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది హాజరు కావాలని ఆయన తెలిపారు.

ఇంటర్ పరీక్షకు 8 మంది గైర్హాజరు

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన బాలికల గురుకుల జూనియర్ కళాశాల కేంద్రంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షకు శుక్రవారం ఎనిమిది మంది గైర్హాజరైనట్టే చీఫ్ సూపరింటిండెంట్ విజయ మోహనరావు తెలిపారు. శుక్రవారం హిస్టరీ-2, మాథ్స్ -2, జూయాలజీ-2 పరీక్షలు జరిగాయి. కాగా ఈ పరీక్షలకు 229 మంది హాజరు కావాల్సి ఉండగా 221 మంది మాత్రమే పరీక్ష రాశారని, ఒకేషనల్ కోర్సులకు సంభందించి 9 మంది పరీక్షలు వ్రాయాల్సి వుండగా అందరు హాజరైనట్లు తెలిపారు.

కమనీయం.. కల్యాణం


భద్రావతి సమేత భావనా రుషి స్వామి

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని దుప్పుతూరులో శ్రీ భద్రావతి సమేత భావనా రుషి కల్యాణం గురువారం రాత్రి కమనీయంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు, కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దేవస్థానం కమిటీ చైర్మన్ మాడెం సూరి అప్పారావు, రాష్ట్ర పద్మశాలి సంఘం చైర్మన్ జాగారపు శ్రీనివాసరావు, పప్పు రాజారావు, వెంకటేశ్వరరావు, చిలుకోటి అంజిబాబు, తెడ్లపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అంతర్మథనం నాటిక

మునగపాక : తోటాడలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన అంతర్మథనం సాంఘిక నాటిక ఆకట్టుకుంది. భావనారుషి కల్యాణంలో భాగంగా ఈ నాటిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మునగపాకకు చెందిన స్వర్గీయ వీరునాయుడు మాస్టారు మెమోరియల్ ఆర్ట్స్ వారి అంతర్మథనం నాటికలో నటీనటులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు.

క్షయ నిర్మూలనకు కృషి


అరకులోయలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


పెదబయలులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


చింతపల్లిలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది


యూ.చీడిపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


గ్రామాల్లో టీబీ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు

అరకులోయ రూరల్/ రంపచోడవరం: జిల్లా వ్యాప్తంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ వాడలా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు మాట్లాడుతూ మానవ సమాజానికి పెను ప్రమాదంగా మారిన క్షయ వ్యాధిని తరిమికొట్టేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం క్షయ నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు. క్షయ వ్యాధిపై చైతన్యం కోసం గ్రామస్థాయిలో అవగాహన అవసరమన్నారు.

రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, అలసట, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి బారిన పడిన వారు పౌష్టికాహారం తీసుకుని, క్రమం తప్పకుండా మందులు వాడితే దాని బారి నుంచి తప్పించుకోవచ్చన్నారు. క్షయ వ్యాధి బారిన పడిన భయపడాల్సిన అవసరం లేదని, మందుల కంటే మనో ధైర్యం ముఖ్యమన్నారు. కుటుంబంలో ఎవరికైనా క్షయ వ్యాధి సోకితే చిన్నారులను వారికి దూరంగా ఉంచాలన్నారు. మెరుగైన టీబీ పరీక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాత్రమే ఉన్నాయని, అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అరకులోయ, అనంతగిరి మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో వైద్యులు కమలకుమారి, జ్ఞానేశ్వరి, కరుణకుమారి, రాంప్రసాద్, లక్ష్మణరావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. రంపచోడవరంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య ,సర్పంచ్‌లు రమేష్‌బాబుదొర, పండుదొర, బుచ్చన్నదొర, సీడీపీవో సంధ్యారాణి, ప్రకృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జి.సుబ్బారాజు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇన్‌చార్జ్ డాక్టర్ కల్పన ఎంపీటీసీ ఎస్‌కె ఖాజావలీ, ఏరియా ఆసుపత్రి కౌన్సిలర్ వాసు, డాక్టర్ రమేష్‌బాబు, సామాజిక శాస్త్రవేత్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: పీహెచ్‌సీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు సింధూరం పడాల్, రమ, పీహెచ్ ఎన్ పార్వతమ్మ, ఎంపీహెచ్‌ఈవో, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చింతపల్లి: ఏరియా ఆస్పత్రి వద్ద జరిగిన అవగాహన ర్యాలీలో డిప్యూటీ సివిల్ సర్జన్ కీర్తి , ఆర్‌వీ నగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: పీహెచ్‌సీలలో అవగాహన ర్యాలీలో వైద్యులు జయప్రకాష్, ఎంపీహెచ్‌ఈవో గంగరాజు, హెచ్‌వీ విజయలక్ష్మి, ఏఎన్ఎం రాజకుమారి ర్యాలీ నిర్వహించారు. వైద్యులు మనోజ్ఞ, సీహెచ్ఎన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: పెదవలసలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఆనందరావు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు: దారకొండ పీహెచ్‌సీ పరిధిలో వైద్యాధికారులు నాగభూషణ్, హిమబిందు , సీలేరు పీహెచ్‌సీలో వైద్యులు మస్తాన్‌వలీ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ , రామాంజనేయులు, రాంప్రసాద్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాసమూర్తి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెచ్‌వీ భద్రకాళి, సీత, భారతి, రవి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లిపాకలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య, డాక్టర్లు ప్రత్యూష, విష్ణుప్రియ, సిబ్బంది అరుంధతి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: చవిటిదిబ్బలులో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారులు దినేష్, నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.


కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది


నెల్లిపాకలో ర్యాలీలో మాట్లాడుతున్న డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య


చింతూరు ర్యాలీని ప్రారంభిస్తున్న సర్పంచ్ కన్నారావు


చవిటిదిబ్బలులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


వాహనచోదకులకు కరపత్రాలు ఇస్తున్న ఎస్ఐ వెంకటేష్

కూనవరం: మండల కేంద్రంలోని ఎస్ఐ బి.వెంకటేష్ ఆధ్వర్యంలో మీ భద్రతే..మా బాధ్యత పేరుతో శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాతబస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపితే మొదటిసారి రూ.10 వేలు జరిమాన, 6 నెలలు జైలు శిక్ష తప్పదన్నారు. రెండవసారి మద్యం సేవించి పట్టుబడితే రూ.15 వేలు జరిమాన, రెండు సంవత్సరాలు జైలు శిక్ష, ఆరు నెలల పాటు లైసెన్స్ రద్దుచేస్తామని హెచ్చరించారు.

తాగునీటి బోరు ప్రారంభం


తాగునీటి మోటారును ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు

రాజవొమ్మంగి: మండలంలోని చెరకుంపాలెం పంచాయతీ, పాతవెలగలపాలెం ఎంపీపీ పాఠశాలలో నాడు-నేడు పనులకు సంబంధించి సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు మంచినీటి మోటారును స్విచ్ ఆన్‌చేసి శుక్రవారం ప్రారంభించారు. పాఠశాల పిల్లలకు ఇకపై స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నట్టు తెలిపారు. ఎస్ఎంసీ చైర్మన్, హెచ్ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పసర మందు, నాటు వైద్యాన్ని ఆశ్రయించొద్దు


సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సీడీపీవో బాలచంద్రమణి దేవి

హుకుంపేట: కలెక్టర్ ఆదేశాల మేరకు అమెరికన్ ఇండియన్ ఫౌండేషన్, స్థానిక ఉప్ప పిహెచ్‌సీ, ఐసీడీఎస్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో మూడ నమ్మకం, నాటు వైద్యం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చిన్నపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో నోటికి పసురు మందులు వాడించవద్దన్నారు. ఎంపిడీవో,తహశీల్దర్‌లు మాట్లాడుతు గ్రామల్లో చిన్నారులకు పసురుమందు పట్టించవద్దని, ఇకపై ఎక్కడైన ఈ పరిస్థితులు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీడీపీవో బాలచంద్రమణి దేవి,స్థానిక వైద్యాధికారులు డా.అనుషా,డా.ప్రశాంత్,సంస్థ ప్రోగ్రామ్ మేనేజార్ శ్రీకృష్ణ,మాన్సీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గోన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి


వృద్ధులకు నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

కూనవరం: భీమవరంలో స్వామి వివేకానంద స్కూల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కె.అనసూయ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమ శిక్షణ సేవాభావం అలవర్చుకోవాలన్నారు. కృష్ణార్జున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వృద్ధులకు దుస్తులు, బియ్యం అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కృష్ణార్జున్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ నాగేశ్వరరావు , జెడ్పీటీసీ గుజ్జా విజయ, ఎస్ఐలు వెంకటేష్, నోముల రామారావు, సమరసత ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, స్వర్ణ నాగేశ్వర రావు, వివేక, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మంగవరంలో సప్తాహం

పాయకరావుపేట : మండలంలో గల మంగవరం గ్రామంలో సప్తాహం నిర్వహిస్తున్నారు. రామాలయం వద్ద జరిగే సప్తాహం వారం రోజుల పాటు కొనసాగుతుంది. ఉగాది నుండి ప్రారంభమైన సప్తాహం రాత్రీపగలు కూడా నిర్వహిస్తారు. శ్రీసీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ సప్తాహంలో చుట్టుపక్కల భజన బృందాలు పాల్గొంటున్నాయని సేవా సంఘం ప్రతినిధులు తెలిపారు.

గిరిజన తెగలకు న్యాయం చేయాలి

పెదబయలు: బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని బీజెవైఎం అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు లకే బాస్కర్ అన్నారు. గిరిజన తెగలకు అన్యాయం చేస్తే సహించమని, ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట


లక్కవరప్పాడులో లక్ష్మణ, ఆంజనేయ, సీతారాముల వారి విగ్రహాలు


రామాలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు


రాజవొమ్మంగి: మండలంలోని బడదనాంపల్లి పంచాయతీ లక్కవరప్పాడు గ్రామంలో శుక్రవారం గంగాలమ్మ, సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. నూతన ఆలయంలో ప్రతిష్టించిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. గంగాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని బుచ్చియ్య, రమణమ్మ దంపతులు, సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను వెంకటరమణారెడ్డి, రాజులమ్మ దంపతులు ఆలయానికి బహూకరించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

గంగవరం: పాత గంగవరంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. రామనారాయణరావు, రాధాకృష్ణ, పద్మావతి, శ్రీనివాసుదొర, భారతి, బాపనమ్మ తదితరులు పాల్గొన్నారు. కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి.

పోషకాహారం తప్పనిసరి

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-2లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఎం.వరహాలమ్మ మాట్లాడుతూ తల్లీ, బిడ్డ అంగన్‌వాడీ ద్వారా సంపూర్ణ పోషక ఆహారం తప్పనిసరిగా పొందాలన్నారు. పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించాలి


విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రామచంద్రరావు

డుంబ్రిగుడ: మండలంలోని కొర్రా, మామిడివలస, బుడుములపుట్టు ప్రాంతాల్లోని పాఠశాలలను ఎంఈవో రామచంద్రరావు శుక్రవారం సందర్శించారు.రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తూటంగి పంచాయతీ దాతురు పాఠశాల ఉపాధ్యాయుడు అర్జున్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. దహన ఖర్చులు అందజేసి ఆదుకుంటామన్నారు. హెచ్ఎం విలీయం కేరి తదితరులున్నారు.

రహదారి నిర్మించాలని డిమాండ్


పెదబిడ్డలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

అనంతగిరి:మండలంలోని పెదబిడ్డ పంచాయతీ చెరుకుమడత జంక్షన్ నుంచి కంటిపురం రహదారి పనులు నిమిత్తం ట్రైబల్ వెల్ఫేర్‌లో 2కోట్ల మంజూరైంది.. రహదారి పనులు కొంతవరకు చేపట్టి, మధ్యలో నిలిపివేయడంతో శుక్రవారం పెదబిడ్డ పంచాయతీ గిరిజనులు ఆందోళన చేపట్టారు. రహదారి నిర్మాణపనులు వెంటనే ప్రారంభించాలని, గిరిజనులు డిమాండ్ చేశారు. దీనికి జడ్పీటీసీ గంగరాజు మద్ధతు తెలిపారు. అధికారులు దృష్టికి సమస్యను తిసుకునివెళ్తానని గిరిజనులకు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ బందం శ్రీదేవి

రంపచోడవరం: ముసురుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ బందం శ్రీదేవి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు పెన్నులు, స్టేషనరీ సామగ్రి అందజేశామన్నారు వైస్ ఎంపీపీ పండా కుమారి, ఎంపీటీసీలు వంశీ కుంజం, ముచ్చిక సాయిబాబు దొర, బచ్చల మంగమ్మ,ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు, ఎంఈఓ కారం సత్యనారాయణదొరతో కలిసి విద్యార్థులకు పెన్నులు, హాల్ టికెట్ కవర్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు బొబ్బా శేఖర్, ఉపాధ్యాయులు వరప్రసాద్ తదితరులున్నారు.

విద్యార్థులకు చేయూత


విద్యార్థులకు స్టేషనరీని పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

అరకులోయ రూరల్: మండలంలోని లోతేరు పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన అంశాలపై పలువురు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టాసి ఫౌండేషన్ చైర్మన్ పట్టాసి జగన్నాధరావు ఆదేశాల మేరకు ప్రతినిధులు విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. హెచ్ఎంలు నారాయణ, దయానిధి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-2లో 23 మంది పదో తరగతి విద్యార్థులకు గిరిజన వర్తక సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు ప్రసన్నకుమార్, పూర్ణరావు అట్టలు, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. హెచ్ఎం రాధాకృష్ణ, గాసిరాందొర, మోహన్, జ్యోతి, రమణ పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల పట్టాభిషేకం


కొత్తపోలవరం సీతారామాలయంలో స్వామి అమ్మవారు

ఎస్.రాయవరం: గుడివాడ శివారు కొత్తపోలవరంలో శ్రీ సీతారామాలయం ప్రారంభోత్సవం, సీతారాముల పట్టాభిషేకం, విగ్రహ ప్రతిష్టాపనోత్సవం ఘనంగా నిర్వహించారు. యాగశాల ఏర్పాటు చేసి హోమం నిర్వహించారు. పాలరాతి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభంగా చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కశింకోటకు చెందిన ప్రముఖ సిద్ధాంతి రేజేటి రామాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకరదేవి, వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ, గుడివాడ, ఎస్.రాయవరం, ఉప్పరాపల్లి సర్పంచ్‌లు దూళి శ్రీనుబాబు, భూపతి అప్పారావు, శానాపతి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం రేపు

రాజవొమ్మంగి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1992 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పిలుపునిచ్చారు. 1992లో పాఠశాలలో చదివిన అన్ని తరగతులకు చెందిన పూర్వ విద్యార్థులు హాజరుకావాలని కోరారు. నాటి గురువులకు సన్మాన కార్యక్రమం వుందన్నారు

గ్రామ పంచాయితీ - బలపం, అన్నవరం, పెదబరడ & లంబసింగి

రేఖా నెంబర్ 16/2023/పి.ఎస్, తేది 24/03/2023

టెండరు ప్రకటన

1. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, బలపం పంచాయితీ, కోరుకొండ గ్రామం నందు జరుగు వారపు సంతకు తేది 31.03.2023న సమయం ఉదయం 11 గంటలకు సంత ఆశీలు పాట జరుపబడును.
2. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, అన్నవరం పంచాయితీ, అన్నవరం గ్రామం నందు జరుగు వారపు సంతకు తేది 31.03.2023న సమయం ఉదయం 11 గంటలకు సంత ఆశీలు పాట జరుపబడును.
3. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, పెదబరడ పంచాయితీ, లోతుగడ్డ జంక్షన్ గ్రామం నందు జరుగు వారపు సంతకు తేది 31.03.2023న సమయం ఉదయం 11 గంటలకు సంత ఆశీలు పాట జరుపబడును
4. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, లంబసింగి పంచాయితీ, లంబసింగి గ్రామం నందు జరుగు వారపు సంతకు తేది 31.03.2023న సమయం ఉదయం 11 గంటలకు సంత ఆశీలు పాట జరుపబడును

వ.సంఖ్య	విషయం	కాలపరిమితి	సమయం
1.	బలపం పంచాయితీ కోరుకొండ గ్రామం నందు జరగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01/04/2023-24	తేది 31.03.2023న సమయం ఉ॥ 11 గంటలకు
2.	అన్నవరం పంచాయితీ అన్నవరం గ్రామం నందు జరగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01/04/2023-24	తేది 31.03.2023న సమయం ఉ॥ 11 గంటలకు
3.	పెదబరడ పంచాయితీ లోతుగడ్డ జంక్షన్ గ్రామం నందు జరగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01/04/2023-24	తేది 31.03.2023న సమయం ఉ॥ 11 గంటలకు
4.	లంబసింగి పంచాయితీ లంబసింగి గ్రామం నందు జరగు వారపు సంతకు ఆశీలు వసూలుకై	01/04/2023-24	తేది 31.03.2023న సమయం ఉ॥ 11 గంటలకు

గమనిక : టెండర్లలో పాల్గొనువారు ఆయా పంచాయితీలో నివాసులై ఉండవలెను. సంబంధించిన షరతులు, నిబంధనలను మిగిలిన ఇతర వివరముల కొరకు టెండర్ల తేదికి ముందుగా వేలంపాటలో పాల్గొనువారు గ్రామపంచాయితీ కార్యాలయపు పనిదినములలో సంప్రదించగలరు. ఏ కారణం చేతనైన ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి గ్రామపంచాయితీ అధికారులకు పూర్తి అధికారం కలదు.

సం/- **పంచాయితీ కార్యదర్శి**
బలపం, అన్నవరం, పెదబరడ & లంబసింగి.
చింతపల్లి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం, చింతపల్లి

రేఖా నెం. 16/2023 **టెండరు ప్రకటన** తేది 24-03-2023

1. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, చింతపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై 15 మంది మనుషులు సప్లై చేయుటకు గాను, షాపింగ్ కాంప్లెక్స్ టెండరు గాను **తేది. 28-03-2023 ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు** ఈ దిగువ సంతకందారునికి టెండరు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లను అదేరోజు సాయంత్రం 3 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ప్రతి బుధవారం జరిగే వారపు సంత మధ్యాహ్నం 3.00 గంటలకు పాట నిర్వహించబడును. దాఖలైన టెండర్లు ఏ కారణం చేతనైనా ఆమోదించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామ పంచాయతీ అధికారులకు పూర్తి అధికారం కలదు.

వ. సంఖ్య	విషయం	కాలపరిమితి	సమయం
1	పారిశుధ్య కార్మికులు -11 మంది ట్రాక్టర్ డ్రైవర్-2, విద్యుత్-1 మంచి నీటి సరఫరా-1	01/04/2023-24	28/03/2023 ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు
2	వారపు సంత ఆశీలు వసూలుకు గాను	01/04/2023-24	28/03/2023 మధ్యాహ్నం 3:00 గంటలకు
3	షాపింగ్ కాంప్లెక్స్ టెండరు	01/04/2023-24	28/03/2023 ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు

గమనిక: టెండర్లలో పాల్గొనువారు చింతపల్లి గ్రామ పంచాయతీ నివాసులై ఉండవలెను. సంబంధించిన షరతులు, నిబంధనలను మిగిలిన ఇతర వివరముల కొరకు టెండర్ల తేదికి ముందుగా వేలంపాటలో పాల్గొనువారు గ్రామ పంచాయతీ కార్యాలయపు పని దినములలో సంప్రదించగలరు. ఏ కారణం చేతనైన ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి గ్రామ పంచాయతీ అధికారులకు పూర్తి అధికారం కలదు.

సం/- **పంచాయతీ కార్యదర్శి**, గ్రామ పంచాయతీ, చింతపల్లి